## మళ్ళీ అమరావతి కథలు

### సత్యం శంకరమంచి

దర్జీ జోగారావు కొట్టు ముందు ఓ పదేనేళ్ళ కుర్రాడు అలా స్తంభానికి వేలబడి నుంచున్నాడు. జోగారావు కుట్టుపని హడావిడిలో వున్నాడు.

ఆ కుర్రాడు అలా వీథిలోకి చూస్తూ వచ్చే పోయే జనాన్ని, దూరంగా వున్న జాంపళ్ళ బుట్టని, ఆ పైన కనిపించే మిఠాయి కొట్టుని పరిశీలనగా చూస్తున్నాడు. జోగారావు మిషను కుడుతూ వాణ్ణి గమనిస్తూనే వున్నాడు కాని పని తొందరలో వాడెవడో పట్టించుకోలేదు.

జోగారావుకి అన్నం వచ్చింది. పనివాళ్ళని భోజనానికి పంపించి తను అన్నం గిన్నె విప్పుతూ చూస్తే ఆ నల్లటి కుర్రాడు ఇంకా అక్కడే భయంగా చూస్తూ కనిపించాడు.

"ఏరా?" అని పిల్చాడు జోగారావు.

"బాబూ" అని ఇటు తిరిగాడు కుర్రాడు.

ఆ కుర్రాడి కళ్ళల్లో ఆకలి...కరకరలాడే ఆకలి! కడుపు చుమ్మలు చుద్తుంటే ముఖం మీద కన్నీళ్ళుగా కరిగిపోయే ఆకలి.

జోగారావుకి జాలేసింది. 'ఆకలేస్తంది గదరా!' అన్నాడు.

'హయ్య, ముద్ద జూసి మూణ్ణాళ్ళయిందయ్యా...' అన్నాడు స్తంభం కిందికి జారిపోయిన కుర్రాడు.

'ఏడవ బోకురా ఎదవా, నాకు సోను అన్నం మిగులుద్ది, అది నువ్వు తిని గిన్నెలు కిష్టకెళ్ళి కడుక్కు తీసుకురా' అన్నాడు జోగారావు.

కుర్రాడి కళ్ళు తళతళమన్నాయి. మిగిలిన అన్నం కిష్ట దగ్గర తిని, కడుపునిండా కిష్ట నీళ్ళు తాగి, గిన్నెల్ని రేగడ మట్టితో మెరిసిపోయేట్టు తోమి కొట్టు దగ్గరికి తీసుకొచ్చాడు కుర్రాడు. గిన్నెలు శుభ్రంగా తుడిచి కొట్లో పెడ్తుంటే జోగారావడిగాడు 'నీ పేరేంట్రా?"

"బాబిగాడయ్యా!" అన్నాడు కుర్రాడు.

"ఇహ పో!" అన్నాడు జోగారావు.

బాబిగాడు పోలేదు. పొద్దున్నంతా స్తంభానికానుకుని బజారంతా చూస్తున్న వాడు ఇప్పుడు స్తంభానికానుకుని కొట్టు వంకే చూస్తూ నుంచున్నాడు.

సాయంత్రమైంది. జోగారావు కుట్టిన గుడ్డలు వూళ్ళో వాళ్ళ కివ్వడానికి వెళ్తూ మళ్ళీ బాబిగాణ్ణి చూశాడు. "ఏరా! నువ్వుపోలా!" నవ్వుతూ అన్నాడు.

"హయ్య..." అన్నాడు బాబిగాడు. వాడి ముఖం "ఆదుకో దేవుడా!" అంటోంది. వాడి కళ్ళు వేడుకుంటున్నాయి.

జోగారావు కేమనిపించిందో "ఒరేయ్! ఈ బట్టలు తీసుకు నా వెనకాలే రా వూళ్ళో ఇచ్చొద్దాం" అన్నాడు.

బాబిగాడు చెంగున ఎగిరి బట్టలు నెత్తిన పెట్టుకుని జోగారావు వెనకాలే నడిచాడు.

ఆ రోజు నుంచి బాబిగాడు పొద్దున్నే కొట్టు తియ్యక ముందే దర్జీ దుకాణం దగ్గర వుండేవాడు. కొలతలు తీసుకుంటున్నప్పుడు టేపు అందివ్వడం, రాసుకోటానికి పుస్తకం, కత్తిరింపుకు కత్తెర్లు అందించడం, మిషనుకి ఆయిల్ వేయటం మధ్య మధ్యలో టీలు, బీడీలు తెచ్చిపెట్టడం, మధ్యాహ్నం జోగారావుకి అన్నం తెచ్చిపెట్టి మిగిలింది తిని గిన్నెలు కడిగివ్వటం, ఊళ్ళోకి జోగారావు బట్టలకి కొలతలకి వెళ్ళినా కుట్టిన బట్టలివ్వడానికి వెళ్ళినా వెనకాతలే వెళ్ళటం, కొట్టు మూశాక కిష్ట వొడ్డుకొచ్చి కడుపునిండా నీళ్ళు తాగి రాత్రి మంటపంలో పడుకోవటం ఇదీ బాబిగాడి నిత్యకృత్యం. జోగారావుకి బాబిగాడు నచ్చాడు. ఆర్నెల్లు గడిచాయి. వచ్చిన గుడ్డల్లో మిగిలిన బట్టతో బాబిగాడికి ఓ చొక్కా నిక్కరు కుట్టించి యిచ్చాడు. గుండీలకు కాజాలు తీయటం కూడా నేర్పుతున్నాడు.

తిన్నట్లే ఆనందపడిపోతోంది పోలి రోజు కిష్ట వొడ్డున కలుసుకునే వాళ్ళిద్దరూ. పది రోజులు పోయాక బాబిగాడన్నాడు. "పోలీ, నన్ను మావా అని పిలవరాదంటే."

"పోలి వొళ్ళు జల్లుమంది. "సంబడవో నువ్వట్టా పిలవమనందే..." అంది కళ్ళు దించేసుకుని.

"పిలవ్వే" ఆశగా అన్నాడు బాబిగాడు.

కిష్ట నీళ్ళల్లో తల దించుకొని తనలో తను అనుకున్నట్టు "మావా" అంది. బాబి గుండె పొంగిపోయింది. సంబరంలో పోలి జడ లాగాడు. పోలి జడలో పున్నాగ పూలు కిష్టలో జలజలా రాలి ప్రవాహంలోకి కొట్టుకొనిపోతున్నాయి. పోలి, బాబి ఒకళ్ళ నొకళ్ళు నవ్వుతూ చూసుకొని ప్రవాహంలో పరుగెత్తుతున్న పున్నాగ పూలు చూసుకుని కిష్టమ్మ తల్లికి దణ్ణం పెట్టుకున్నారు.

ఒడ్డుకొచ్చాక బాబిగాడు జేబులోంచి టేపు తీసి పోలి




బాబిగాడు ఓ రోజు కిష్ట దగ్గరకి ఆలస్యంగా వచ్చి దోసెడు నీళ్ళు తాగి 'బేవ్' మని తేన్చి పక్కకి చూస్తే ఓ పధ్నాలుగేళ్ళ పిల్ల తనవైపు వింతగా చూస్తుండటం కనిపించింది. ఆ పిల్లే పలకరించింది "ఇయ్యాల్టికి నీల్లే అన్నవా?"

"ఆర్నెల్ల నించీ ఇంతే"

"ఇయ్యాళ ముద్ద తిందువురా"

"మరి నీకో!"

"నాకు సరిపోద్దిలే!"

బాబిగాడు ఆ పిల్ల దగ్గర కెళ్ళాడు. చింత చిగురు పప్పు కలిపి ముద్ద బాబిగాడి చేతిలో పెట్టింది.

"నీ పేరేందో?" అడిగాడు బాబిగాడు.

"పోలి, నువ్వో?" అంది పోలి.

"బాబిగాణ్ని. జోగారావయ్య దర్జీ కొట్లో పని."

"ఏ వూరు?"

"ఇప్పట కీవూరే. అయ్యా అమ్మా లేరు."

"నాకూ లేరు. ఓ ముసలి తాతున్నాడు. అంట్లు తోమి, పాసి పనిజేస్తే మా పొట్టెళ్ళిపోద్ది."

అదేం చిత్రమో బాబిగాడు, పోలి ఎంతోకాలం నుంచి ఒకళ్ళ కొకళ్ళు తెలుసున్నట్టు కష్ట సుఖాలు మాట్లాడుకున్నారు. నల్లటి ముఖంలో చేపపిల్లలా మెరుస్తున్న పోలికళ్ళు చూసి బాబిగాడు సంబరపడిపోతున్నాడు. ఉన్న అన్నమంతా బాబిగాడికే పెడ్తూ తను

## ముత్యాలవాన

చేతులు, నడుం, ఛాతి, మెడ కొలతలు తీసుకుంటుంటే "ఏంటిది" అంది పోలి. "నునకి దర్జీ కొట్టో పనే" అంటూ గర్వంగా వెళ్ళిపోయాడు బాబిగాడు.

పోలికి కొత్త జాకెట్టు కుట్టివ్వాలి. ఎలా? బాబి మిగిలిన బట్ట ముక్కల్ని ఒకే రంగు గలవి దాచటం మొదలెట్టాడు. ఈ సంగతి జోగారావుకి తెలిస్తే ఉద్యోగం తీసేస్తాడు. నెల రోజులకి చేతులు కుట్టాడు. ఇంకో నెలకి నడుం...ఇలా సమయం దొరికినప్పుడల్లా రహస్యంగా కుట్టుకుంటూ ఆర్నెల్లకి జాకెట్టు పూర్తి చేశాడు.

కిష్ట వొడ్డుకి పరుగెత్తుకొచ్చాడు బాబిగాడు.

"కొత్త జాకెట్టు" పసిపిల్లలా ఆనందంతో గెంతింది పోలి.

"తొడుక్కు రాయే" అన్నాడు వీరుడులాగా బాబిగాడు. చింత చెట్టు చాటు కెళ్ళి జాకెట్టు తొడుక్కుని ఇవతలికొచ్చింది పోలి.

జాకెట్టు చాల్లేదు. గుండీలు కాజాలు కలవటం లేదు. ఆర్నెల్లలో పోలి ఛాతి పెరిగిపోయిందది.

దిక్కు మొహం వేసుకున్న బాబిగాడ్ని చూసి పోలి అంది "పోన్లే మావా మా దొరసాని, ఒసే! పోలి! నువ్వింకా పనిట్లేసుకోవాల, మా పిల్ల పాత వోణి యిస్తాను. రేపట్నించేసుకో" అంది. పనిటేసుకుంటే పిన్నీసెట్టుకుంటాను. సరిపోద్దిలే."

బాబిగాడి కళ్ళలో కోరికల దీపాలు.